క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

మొగుళ్లపల్లి : మండలంలోని కోర్కిశాల ఆదర్శ పాఠశాలలో బోధించేందుకు ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తాళ్లపల్లి రాకేశ్ తెలిపారు. పీజీటీలో రసాయన శాస్త్రం, రాజనీతి శాస్త్రం, ఆంగ్లం, టీజీటీలో తెలుగు ఖాళీలు ఉన్నాయని పీజీటీ బోధించేందుకు పీజీ బీఈడీ, టీజీటీ బోధించుటకు బీఈడీ టెట్ అర్హత కలిగి ఉండాలన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు నేడు పాఠశాలలో దరఖాస్తులు అందజేయాలన్నారు. డెమో క్లాస్‌కు ఒరిజినల్ సర్టిఫికెట్‌తో హాజరు కావాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

28న లోక్ అదాలత్

టేకుమట్ల : ఈ నెల 28వ తేదీన నిర్వహించే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని న్యాయ సేవాధికార సంస్థ వలంటీర్ రమేశ్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో జాతీయ లోక్ అదాలత్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్, క్రిమినల్, ఎక్సైజ్, రోడ్డు ప్రమాద, కుటుంబ కలహాలకు సంబంధించిన కేసులను లోక్ అదాలత్‌లో కాలయాపన చేయకుండా రాజీపడి కేసులను పరిష్కరించుకోవాలన్నారు.

‘మట్టి తరలింపును అడ్డుకోవాలి’

చిట్యాల : మండలంలోని శాంతినగర్ శివారు వెలిశాల గుట్టల నుంచి రూ.కోట్ల విలువైన ఐరన్ మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని వాటిని వెంటనే అడ్డుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ వెలిశాల గుట్ట నుంచి ఐరన్ మట్టిని తవ్వి రాత్రికి రాత్రే లారీలలో తరలించి కోట్లాది రూపాయాలు దండుకుంటున్నారని ఆరోపించారు. ఇంత జరుగుతున్న రెవెన్యూ సిబ్బంది ఎందుకు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సహజ వనరులను దోపిడి చేస్తూ పర్యావరణానికి హాని చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేశ్, హరిష్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

చిట్యాల : మండల కేంద్రానికి చెందిన తూటి చర్ల స్వామి తండ్రి నర్సయ్య (65) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను 1994–95 బ్యాచ్‌కి చెందిన మిత్రులు ఆదివారం పరామర్శించారు. మాజీ జెడ్పీటీసీ గొర్రె సాగర్, భాస్కర్, రాజేందర్, తిరుపతి గౌడ్, నరేంద్రాచారి, రఘునందన్, రమేష్, చందు, శ్రీనివాస్, నవీన్, శ్యాంసుందర్, సత్యం, రత్నాకర్‌రెడ్డి, సాంబయ్య, రవీందర్, సదానందం, దయాకర్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

గీసుకొండ : మండలంలోని మచ్చాపురం గ్రామానికి చెందిన సంగినేని భిక్షపతి గత కొద్ది రోజుల క్రితం మరణించగా ఆదివారం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటానని తెలిపారు. పార్టీ కోసం పనిచేస్తున్న వారిని తప్పక గుర్తు పెట్టుకుంటానని, అధికారంలో లేకపోయిన ప్రజలతో ఉంటానని తెలిపారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ పోలీస్ ధర్మారావు, మండల పార్టీ కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బోడకుంట్ల ప్రకాశ్, మండల నాయకులు జైపాల్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, కోటి, తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

ఆత్మకూరు : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ ఆదివారం మహదేవపూర్ పర్యటన ముగించుకొని హైదరాబాద్‌కు వెళ్తుండగా.. గూడెపాడ్ సెంటర్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గురజాల శ్రీరామ్ రెడ్డి, ముత్యాల శ్రీనివాస్ గౌడ్ తదితరులు.. కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సదానందం శ్రీకాంత్ రెడ్డి, కల్యాణ్, రాజ్‌కుమార్, సునీల్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, సాయిరాం, శ్రీనివాస్ రెడ్డి, దిలీప్, మధుకర్, అన్వేశ్, ముఖేశ్, పరుశురాం, రాజు తదితరులు పాల్గొన్నారు.

‘మోదీతోనే దేశాభివృద్ధి’

గీసుకొండ : ప్రధాని మోదీ నాయకత్వంలోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినట్లు బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గట్టికొప్పుల రాంబాబు అన్నారు. ఆదివారం గ్రేటర్ వరంగల్ పరిధిలోని 16వ డివిజన్ ధర్మారంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో బూత్ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు విస్తృతంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తలు సభ్యత్వ నమోదులో చురుకుగా పాల్గొనాలని కోరారు.

బెల్ట్ షాపులపై దాడులు

ఆత్మకూరు: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెల్ట్ షాపులపై దాడులు చేసి నిర్వాహకులపై కేసులు నమోదు చేసినట్లు సీఐ సంతోశ్ ఆదివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అక్కంపేట గ్రామంలో కిరాణం దుకాణాల పేరుతో అక్రమంగా మద్యం అమ్మకాలు జరుపుతున్న బింగి మల్లయ్య, పెండ్లి రాజుల వద్ద రూ.26వేల విలువ చేసే మద్యాన్ని స్వాధీనం చేసుకొని ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.

వానరాల హల్‌చల్

- పల్లెల్లో బీభత్సం సృష్టిస్తున్న కోతులు
- పట్టించుకోని పంచాయతీ అధికారులు

మొగుళ్లపల్లి : వానరాలు (కోతులు) గ్రామాల్లో కిష్కంధకాండను ప్రదర్శిస్తున్నాయి.. గుంపులు గుంపులుగా సంచరిస్తూ హల్‌చల్ చేస్తున్నాయి. మండలంలోని మేదరమెట్ల, మొగుళ్లపల్లి, అంకుషాపురంతో పాటు వివిధ గ్రామాల్లో కోతుల బెడద తీవ్రంగా ఉంది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు కోతులు చేస్తున్న చేష్టలతో ఆర్థికంగా నష్టపోతున్నారు. పదులు, వందల సంఖ్యలో ఒక్కసారిగా ఇళ్లు, షాపుల మీద పడి దాడి చేస్తున్నాయి. దండుగా ఇళ్లపై, దుకాణాల పైకప్పులు, పెంకులు తొలగిస్తున్నాయి. దీంతో పాటు ఇంట్లో ఆహార పదార్థాలు, ఇతర నిత్యావసర సామగ్రిని ఎత్తుకు పోతున్నాయి.షాపుల్లో బలవంతంగా చొరబడుతూ తినే పదార్థాలను లాక్కు వెళ్తున్నాయి. అడ్డుకోవడానికి ప్రయత్నిస్తే ఎదురు దాడికి యత్నిస్తుండటంతో తమకు కోతుల నుంచి రక్షణ కరువైందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నిత్యం కోతులు చేస్తున్న హల్‌చల్‌తో జనం గుండెలు గుబేల్ మంటున్నాయి. తలుపులు, కిటీకిలు తెరిచి ఉంటే ఇక అంతే సంగతి. ఇళ్లలోకి చొరబడి చేతికి ఏది దొరికితే అది ఎత్తుకెళ్లి ధ్వంసం చేస్తున్నాయి. వానరాల దెబ్బకు ఆయా గ్రామాల్లో కూరగాయలు, పండ్ల చెట్లు, మొక్కలు పెంచుకునే పరిస్థితి లేదు. నిత్యం కోతుల కాపలా కాయలేకపోతున్నామని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదలిస్తే తమనే బెదిరిస్తూ మీద పడి దాడి చేయడం, రక్కడం చేస్తున్నాయని వాపోతున్నారు.వీటి బాధ భరించలేక చాలా మంది తమ షాపుల ఎదుట, ఇళ్ల కారిడర్ ఏరియాలో ఇనుప జాలీలను బిగించుకున్నారంటే పరిస్థితి ఏవిధంగా ఉందో చెప్పవచ్చు. వీటి కారణంగా పిల్లలు, మహిళలు, వృద్ధులు పడుతున్న బాధలు వర్ణనాతీతం. కోతుల బాధలు భరించలేక పంచాయతీ దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకున్న వారే లేరన్నారు. దీంతో కోతుల బెడదతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కోతులను నియంత్రించి తమ సమస్యలు, బాధలు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.


ఇంటిపై బీభత్సం సృష్టిస్తున్న కోతులు

నరకం అనుభవిస్తున్నాం..



వానరాల గుంపు వచ్చిందంటే మాకు నరకమే.. గుంపులు గుంపులుగా కోతులు వస్తూ వాడలోని అందరిని భయపెడుతున్నాయి ఇళ్ల మీద దూకుతుండటంతో కుమ్మరి, బెంగుళూరు పెంకులు పగిలి పోతున్నాయి. దీంతో వర్షాకాలంలో మా ఇళ్లు ఉరుస్తున్నాయి. ఎన్నో సార్లు పెంకులు సరిచేసుకున్న మళ్లీ ఇదే తంతు. ఇలా తరుచూ రిపేర్లతో ఆర్థికంగా నష్టపోతున్నాం. మరో వైపు కోతులు ఇండ్లలో వచ్చి అన్ని ఎత్తుకు పోతున్నాయి. అడ్డుంటే బెదిరిస్తూ దాడికి ప్రయత్నిస్తున్నాయి. కోతుల బెడద లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి.

– తిప్పారపు సురేందర్, మొగుళ్లపల్లి

గ్రామీణ వైద్యులకు చట్టబద్ధత కల్పించాలి

టేకుమట్ల : గ్రామాల్లో ప్రజలకు ప్రాథమిక వైద్యం అందిస్తున్న గ్రామీణ వైద్యులకు చట్టబద్ధత కల్పించాలని ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. గతంలో ఇచ్చిన జీఓను అనుసరించి గ్రామీణ వైద్యులకు శిక్షణ అందించి చట్టబద్ధతతో, పాటు సర్టిఫికెట్ అందించాలని కోరారు. ఆర్ఎంపీలు ప్రభుత్వ నిబంధనలకు లోబడి వైద్య సేవలను అందిస్తున్నారని, ప్రాథమిక వైద్య కేంద్రాలపై టీఎస్ఎంసీ దాడులను ఆపాలని కోరారు. చట్టబద్ధత కోసం త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రికి వినతిపత్రం అందించనున్నట్లు తెలిపారు. అనంతరం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు బాలరాజు, వెంకట్‌నారాయణ, తదితరులు పాల్గొన్నారు.


సంపత్‌ను సన్మానిస్తున్న రాష్ట్ర నాయకులు

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

రేగొండ : మండలంలోని తిరుమలగిరికి చెందిన అల్లె స్వప్న ఇల్లు షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. స్వప్న పొలం పనులు చేసేందుకు చేను వద్దకు వెళ్లగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఇల్లు కాలిపోతుందనే సమాచారంతో స్థానికులు ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. అప్పటికే రూ. 50వేల నగదు, నిత్యావసరాలు, ఇతర సామగ్రి మంటల్లో కాలిబూడిదైంది. సుమారు రూ.2 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు స్థానికులు తెలిపారు. బాధితురాలిని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


కాలిపోయిన సామగ్రి

ధర్మ సమాజ్ పార్టీ మండల కమిటీ ఎన్నిక


ములుగు: అన్వేష్‌ను సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

గోవిందరావుపేట : ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడిగా అన్వేష్‌ను ఎన్నుకున్నారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు ఆదివారం ములుగు జిల్లా కన్వీనర్ తరుణ్ మహారాజ్ గోవిందరావుపేట మండల కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా మహేష్, కోశాధికారిగా మనోజ్, మీడియా ఇన్‌చార్జ్‌గా కిరణ్, కమిటీ సభ్యులుగా రమేష్, ఒదేలు, ప్రవీణ్, శివను ఎన్నుకున్నారు.

రజక సంఘం మండల కమిటీ

ములుగు : రజక సంఘం మండల అధ్యక్షుడిగా ఎన్నిండ్ల మహేందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో ఆదివారం జరిగిన సమన్వయక కమిటీ సమావేశంలో మండల అధ్యక్షుడితో పాటు ఉపాధ్యక్షులుగా గూడెల్లి ఓదేలు, మామిడాల భిక్షపతి, రాయకంటి కుమారస్వామి, రావుల లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శులుగా కొమ్ముగాజు వెంకన్న, కత్తెరపల్లి సంపత్, కార్యదర్శులుగా పైడిపల్లి కుమారస్వామి, కాసర్ల సారయ్య, కోశాధికారిగా కొత్తపల్లి దయాకర్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. జిల్లా సమన్వయ కమిటీ సలహాదారులు నేరేళ్ల శంకర్, జాలిగం శ్రీనివాస్, మొగుళ్ల భద్రయ్య, సభ్యులు నగరపు రమేష్, గుమ్మడిల్లి లక్ష్మణ్, పావురాల భిక్షపతి, కాశిరాజు రమేష్, నాంపల్లి స్వామి, పట్టణ అధ్యక్షుడు పరికిరాల రవి, చాపర్తి రాజు పాల్గొన్నారు.


గోవిందరావుపేట: డీఎస్పీ మండల కమిటీ సభ్యులు

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

భూపాలపల్లి రూరల్ : భూపాలపల్లి పట్టణంలోని సిద్ధార్థ జూనియర్ కళాశాలలో 2004–06 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ సీఈసీ గ్రూప్ పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక బీఆర్ఎస్ భవన్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ బిలుగు రాజేశ్వర్, ప్రిన్సిపాల్ నరసింహస్వామి, డైరెక్టర్లు బానోత్ బాలు నాయక్, రెడ్డి రవీందర్, సురేష్, భానుప్రకాశ్ అధ్యాపకులు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం అధ్యాపకులు విద్యార్థులు పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థులు అధ్యాపకులను శాలువాలతో సత్కరించారు. విద్యార్థులు, డైరెక్టర్లు, పూర్వఅధ్యాపక బృందం పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక



వెంకటాపురం(కె) : ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మండల కేంద్రానికి చెందిన బోల్లె సునీల్ బీజేపీలో చేరారు. ఆదివారం స్థానిక బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో భద్రాచలం అసెంబ్లీ ఇన్‌చార్జ్ గొల్ల కోటి త్రినాథరావు..సునీల్‌కు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జల్లిగంపల లక్ష్మీపతి, అట్లూరి రఘురామ్, హేమసుందర్, సత్యనారాయణ, శ్రీ కిషన్ ఉన్నారు.

చేయూత



కన్నాయిగూడెం : మండలంలోని గూర్రేవులకు చెందిన శ్రీరాముల మనీష్ కుమార్‌కు ప్రమాదవశాత్తు చేయి విరిగింది. దీంతో వైద్యులు ఆపరేషన్ చేయాలని సూచించారు. పేద కుటుంబానికి చెందిన వారు ఆర్థికస్తోమత లేక దాతలు సాయం చేయాలని వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేశారు. దీంతో సమాచారం అందుకున్న ముప్పనపల్లి సహాయ నిధి సభ్యులు అండగా నిలిచి రూ.7వేల ఆర్థికసాయం చేశారు. సాయం చేసిన దాతలకు మనీష్ కుమార్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

బాధితులకు ఇళ్ల స్థలాలు ఇప్పించండి

ఏటూరునాగారం : రొయ్యూర్ సమీపంలోని ఖాళీ స్థలాన్ని గోదావరి ముంపు బాధితులకు ఇప్పించాలని రొయ్యూర్‌కు చెందిన పలువురు ఆదివారం కాంగ్రెస్ నాయకులకు విన్నవించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు మాట్లాడుతూ రొయ్యూర్‌కు చెందిన పలువురు ఇళ్ల స్థలాలు కావాలని తమకు విన్నవించారన్నారు.ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో ఇర్సవడ్ల వెంకన్న, ఎన్‌కేసీ చందు, వావిలాల ఎల్లయ్య, కొండ గొర్ల పోషయ్య, ఎండీ రియాజ్, డొంగిరి మధుబాబు, నర్సింహులు, రంజిత్, నర్సయ్య, శివకుమార్, మల్లయ్య పాల్గొన్నారు.


బాధితులతో మాట్లాడుతున్న నాయకులు

దేవీ శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఎన్నిక

ఏటూరునాగారం : వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణ ప్రాంగణంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఆదివారం స్టార్ యూత్ ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ సమావేశం నిర్వహించింది. తొమ్మిది రోజుల పాటు నిర్వహించే అమ్మవారి ఉత్సవ కార్యక్రమాలపై కమిటీ సభ్యులు చర్చించారు. భక్తిశ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా ఉత్సవాలు నిర్వహించేందుకు గ్రామస్తులు, మహిళలు సహకరించాలని కమిటీ సభ్యులు కోరారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు ముక్కెర భిక్షపతి, చెల్పూరి రామనాథం, ఉట్నూరి రాంబాబు, వెలకుర్తి లక్ష్మణాచారి, పాలకుర్తి శ్యామ్, గంజి రమేష్, మహిళలు శిరీష, సుజాత, లావణ్య, ప్రసన్న, సరితతో పాటు విగ్రహ దాత పాలకుర్తి శ్రీనివాస్ దంపతులు, స్టార్ యూత్ కమిటీ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న కమిటీ సభ్యులు

అంతిమ సంస్కారాలకు ఆర్థికసాయం

వెంకటాపురం(కె) : మండల పరిధిలోని చర్చిపేట అంగన్‌వాడీ హెల్పర్ మంగమ్మ (62) అనారోగ్యంతో ఆదివారం మృతిచెందింది. కాగా మంగమ్మ మృతదేహాన్ని ఐసీడీఎస్ సీడీపీఓ ముత్తమ్మ సందర్శించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆమె దహన సంస్కారాల కోసం ప్రభుత్వం నుంచి వచ్చే రూ. 10వేలను సీడీపీఓ మంగమ్మ కుటుంబ సభ్యులకు అందజేశారు. అంగన్‌వాడీ సూపర్ వైజర్ చంద్రకళ, టీచర్ తదితరులు ఉన్నారు.


సాయం అందజేస్తున్న సీడీపీఓ ముత్తమ్మ

గాలివాన బీభత్సం

- విరిగిన విద్యుత్ స్తంభం
- ఇంటిపై కూలిన చెట్టు


వాజేడు: విరిగిన విద్యుత్ స్తంభం


విద్యుత్ స్తంభాన్ని సరి చేస్తున్న సిబ్బంది

వాజేడు : ఏజెన్సీలో గాలివాన బీభత్సం సృష్టించింది. మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా వీచిన గాలివానకు విద్యుత్ స్తంభం విరిగింది. స్థానిక పోస్టాఫీస్ పక్కనే ఉన్న విద్యుత్ స్తంభం విరిగి కోటి కృష్ణారావు ఇంటి వైపునకు ఒరిగింది. విద్యుత్ వైర్ల బలంతో స్తంభం పూర్తిగా విరగక పోవడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. గాలివానకు విద్యుత్ సిబ్బంది కరెంట్ సరఫరాను నిలిపి వేశారు. స్తంభం విరిగిన విషయాన్ని తెలుసుకున్న ఏఈ అర్షద్ అహ్మద్ తన సిబ్బందితో కలిసి వెంటనే స్తంభాన్ని సరిచేసి వైర్లను అమర్చి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకు రావాలని ఏఈ స్థానికులను కోరారు.

వెంగళరావుపేటలో..

వెంకటాపురం(కె) : మండలంలోని వెంగళరావుపేట గ్రామానికి చెందిన సాదనపల్లి విజయ్ కుమార్ ఇంటిపై చెట్టు కూలింది. ఆదివారం సాయంత్రం ఈదురు గాలివానకు ఇంటి పక్కనే ఉన్న చెట్టు ఆకస్మాత్తుగా ఇంటిపై పడిందని చెప్పారు. ఎవరూ ఇంట్లో లేక పోవటంతో పెను ప్రమాదం తప్పిందని తెలిపారు.


వెంకటాపురం(కె): ఇంటిపై కూలిన చెట్టు

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

దామెర: వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వీణా మెడికేర్ ఆస్పత్రి ఆర్థోపెడిక్ డాక్టర్ అశోక్ కుమార్ సూచించారు. మండల కేంద్రంలో శ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వాతావరణ మార్పుల కారణంగా కీళ్లు, ఎముకల నొప్పులతో ఎక్కువ శాతం మంది బాధపడుతున్నట్లు పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రత్తంగా ఉండాలని సూచించారు. బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులు ప్రతి నెలా పరీక్షలు చేయించుకొని వైద్యుల సలహా మేరకు మందులు వాడాలని తెలిపారు. కార్యక్రమంలో శ్రీరామ్ ఫౌండేషన్ చైర్మన్ గురిజాల శ్రీరాం రెడ్డి, డాక్టర్ రాకేశ్, డాక్టర్ సంతోశ్, డాక్టర్ మానస, వేల్పుల రాజ్‌కుమార్, హాస్పిటల్ మేనేజర్ శివ, రామనాథం, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.


పరీక్షిస్తున్న వైద్యులు

‘దేశహితం కోసం పనిచేసేది బీజేపీ’

ఆత్మకూరు: దేశహితం కోసం పనిచేసే పార్టీ బీజేపీ అని ఆపార్టీ మండల ప్రధాన కార్యదర్శి, మండల సభ్యత్వ ప్రముఖ్ ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మండలంలో పెంచికలపేట గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ఆదివారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 2047 వరకు భారత్ అభివృద్ధి చెందిన దేశంగా చేయాలనే లక్ష్యంతో ప్రధాన మోదీ పని చేస్తున్నారని తెలిపారు. బీజేపీ అధికారం చేపడితే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరాశతో ఉన్న ప్రతి ఒక్కరూ బీజేపీ సభ్యులుగా చేరుతున్నారని తెలిపారు. 88000 02024 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చి బీజేపీలో సభ్యులుగా చేరాలని కోరారు.

వికసిత్ భారత్ లక్ష్యంగా సభ్యత్వ నమోదు

నర్సంపేట: వికసిత్ భారత్ లక్ష్యంగా సభ్యత్వ నమోదులో భాగస్వాములు కావాలని బీజేపీ జిల్లా ప్రచార కార్యదర్శి బాల్నె జగన్ పిలుపునిచ్చారు. పట్టణంలో 152వ బూత్ అధ్యక్షుడు రమేష్ పాండ్య ఆధ్వర్యంలో ఆదివారం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. మోదీ నేతృత్వంలో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీలో చేరాలన్నారు.

కాట్రపల్లిలో ‘మిషన్’ సంబురాలు

శాయంపేట : మండలంలోని కాట్రపల్లి గ్రామంలోని సీఎస్ఐ మిషన్ ఏడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా కాట్రపల్లి మిషనరీ ఇన్‌చార్జ్ రెవరెండ్ సామ్ జార్జ్ అయ్యగారు పాల్గొని మాట్లాడారు. ఏడు సంవత్సరాలుగా కాట్రపల్లితోపాటు చుట్టూ పక్కల గ్రామాల్లో ఉన్న పిల్లలకు విద్య, వైద్యాన్ని అందిస్తూ ఎంతో మందికి ఉపయోగకరంగా ఉండడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో పరకాల పాస్టర్ ప్రకాశం, గుడెపాడ్ పాస్టర్ సామెల్, శాయంపేట పాస్టర్ అనిల్‌కుమార్, కొప్పుల పాస్టర్ రూబెన్, పత్తిపాక పాస్టర్ ఏసుపాదం, బాబు, బిజాయి మాథ్యూ పాల్గొన్నారు.

